RNI NO. APTEL/2006/18110

నిజామాబాద్





కామారెడ్డి

ప్రతి అక్షరం... ప్రజల పక్షం....

# ప్రజాగళం

తెలుగు దినపత్రిక

బుధవారం 01 -04-2026

## బైక్ టైర్ లో చీర కొంగు చిక్కుకొని వివాహిత మృతి.

### బుస్సాపూర్ లో విషాద ఛాయలు.




నిజామాబాద్ క్రైమ్ మార్చ్ 31 (ప్రజాగళం) నిజామాబాద్ జిల్లా లోని మెండోరా వద్ద జరిగిన ఓ సంఘటన వివాహిత ప్రాణం తీసిం ది. భర్తతో కలిసి బైక్ పై వెళ్తున్న మహిళ చీర కొంగు వెనుక టైర్ లో చిక్కుకోవడంతో కింద పడి తీవ్ర గాయాల పాలయ్యారు. వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం సమీపంలోని నిర్మల్ ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆమె మృతి చెందారు. ఈ విషాదకర సంఘటన మెండోరా మండలంలోని దూదిగాం వద్ద మంగళవారం ఉదయం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో బుస్సాపూర్ గ్రామానికి చెందిన కమల తన భర్తతో కలిసి వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. దీంతో బుస్సాపూర్ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మెండోరా పోలీస్ స్టేషన్ ఎస్ఐ సుహాసిని తెలిపారు. ఆమెకు భర్త దేవదాసుతోపాటు ఇద్దరు పిల్లలు ఉన్నట్లు పోలీసులు తెలిపారు

# అకాల వర్షం అపార నష్టం.



ఉమ్మడి జిల్లాలో అన్నదాతకు కన్నీళ్లు మిగిల్చిన వర్షం.

తమను ప్రభుత్వమే ఆదుకోవాలి.

మార్కెట్ యార్డులో తడిసి ముద్దయిన పసుపు .

నిజామాబాద్ మార్చి 31 (ప్రజాగళం ప్రతినిధి) సోమవారం అర్ధరాత్రి నుండి తెల్లవారుజాము వరకు కురిసిన అకాల వర్షం అన్నదాతలకు అపార నష్టాన్ని మిగిల్చింది. ఒక్కసారిగా ఈదురు గాలులతో కూడిన వర్షం నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో అన్నదాతలు భారీగా నష్టపరిచింది. నిజామాబాద్ జిల్లాలోని భీంగల్, బాల్కొండ, నందిపేట్ మండలంలో చేతికొచ్చిన పంట వర్షానికి తడిసి ముద్దయింది. అదేవిధంగా కామారెడ్డి జిల్లాలోని జుక్కల్, బిచ్కుంద, ఎల్లారెడ్డి, బాన్సువాడ మండలాల్లో అకాల వర్షం అన్నదాతలకు కన్నీటిని మిగిల్చింది. సోమవారం అర్ధరాత్రి నుండి తెల్లవారు. జామున వరకు ఈదురు గాలులతో కూడిన వర్షం మొక్కజొన్న, వరి పంటలకు తీవ్ర నష్టం కల్పించింది. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డు కు విక్రయానికి తీసుకొచ్చిన పసుపు పంట పూర్తిగా వర్షానికి తడిసిపోయింది.

దీంతో పసుపు రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కడ్తా లేకుండా పసుపును కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు. సకాలంలో మార్కెట్ యార్డుకు తీసుకొచ్చిన పసుపు కొమ్ములను కొనుగోలు చేసి ఉంటే తమకు అకాల వర్షం నష్టం ఉండేది కాదని పసుపు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ప్రభుత్వం, జిల్లా అధికారులు స్పందించి పంట నష్టంను అంచనా వేసి తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికొచ్చిన సమయంలో వర్షం కురవడంతో పూర్తిగా నీటి మట్టమైందని, దీంతో తాము పూర్తిగా నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

## హనుమాన్ జయంతి ర్యాలీ సందర్భంగా ఆర్గనైజర్లతో సమన్వయ సమావేశం

నిజామాబాద్, మార్చ్ 31 బోధన్ లో హనుమాన్ జయంతి నిర్వహణ సందర్భముగా నేడు బోధన్ లయన్స్ క్లబ్ యందు గౌరవనీయులు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, హనుమాన్ జయంతి శోభాయాత్రర్యాలీ నిర్వహకులతో వివిధ సంఘాలతో సమావేశం నిర్వహించడం జరిగింది .ఈసందర్భంగా ర్యాలీలో పాటించ వలసిన నియమ నిబంధనలు క్షుణ్ణంగా చర్చిం చడం జరిగింది.ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా భక్తిశ్రద్ధల తో ఉత్సాహం జరుపుకోవాలని ర్యాలీ పూర్తిగా ఆధ్యాత్మికముగా నిర్వహిం చుకోవాలని అదే సమయంలో ఇతరులకు మరియు సామాన్య ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని సూచించారు. ఎవరైనా సరే చట్ట వ్యతిరేకంగా ప్రవర్తిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామ న్నారు. హనుమాన్ జయంతి శోభాయాత్రను గత సంవత్సర క్రితం జరిగిన మాదిరిగానే అనుమతి గలదు అదే రూట్ లో నిర్వహించాలి కొత్త రూట్ లకు అనుమతి ఎలాంటిది లేదు పాత రూటు ప్రకారమే అనుమతి గలదు. నిర్వాహకులు తప్పనిసరి వాలంటీర్లను ఏర్పాటు చేసుకోవాలి వారికి ముందుగానే ర్యాలీకిసంబంధించి నటు వంటి సూచనలు తెలియజేయాలి అన్నారు. డిజె సౌండ్ సిస్టం పూర్తిగా నిషేధమని తెలియజేశారు. డ్రోన్ల వాడకం నిషేధమని తెలిపారు. ఈ సమావేశంలో ర్యాలీ ఆర్గనైజర్లు వారి సందేహాలు సలహాలు గౌరవ పోలీస్ కమిషనర్ గారు స్వీకరించారు. ఈ సమావేశంలో బోధన్ ఏసిపి శ్రీ పి. శ్రీనివాస్,బోధన్ ఎస్. హెచ్. ఓ శ్రీ వెంకట్ నారాయణ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీ శ్రీశైలం ,సిఐలు, ఎస్సైలు మరియు హిందూ ధర్మ ప్రచార మండలి ప్రవీణ్ గుప్తా , ఆర్గనైజషన్ శ్రీ గోపి , విశ్వ హిందూ పరిషత్ శ్రీ హరి కృష్ణ రెడ్డి , మారుతీ మందిరం పూజారి శ్రీ ప్రవీణ్ మహారాజ్ ,లయన్స్ క్లబ్ , బజరంగ్దళ్ , ఆర్య సమాజ్ , తదితరులు పాల్గొనడం జరిగింది

## మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిరోధానికి సమిష్టి కృషి.

– జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో కలెక్టర్, సీపీ వెల్లడి.

2 లో

## రోడ్డు ప్రమాదాల నివారణకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు. : కలెక్టర్ ఇలా త్రిపాఠి.

రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో దిశా నిర్దేశం.

2 లో

## మహాలక్ష్మి పథకం మహోత్సవం.

### మహిళలకు 10,000 కోట్ల ఆదా, బాన్సువాడలో ఘన సంబరాలు.



బాన్సువాడ, డిసెంబర్ 31, ప్రజాగళం. మహాలక్ష్మి పథకం విజయవంతంగా కొనసాగు తున్న నేపథ్యంలో బాన్సువాడ లో ఘనంగా సంబరాలు నిర్వహించారు. బాన్సువాడ డిపో మేనేజర్ రవి కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచా రం శ్రీనివాసరెడ్డి హాజరయ్యా రు. ఈ సందర్భంగా పోచారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం మహిళ ల అభివృద్ధికి అత్యంత ప్రాధా న్యత ఇస్తోందని తెలిపారు. మహిళలను ఆర్థికంగా బలో పేతం చేయడమే లక్ష్యంగా 2023 డిసెంబర్ 9న ప్రారం భించిన మహాలక్ష్మి పథకం రాష్ట్రవ్యాప్తంగా అద్భుత ఫలితాలు ఇస్తోందన్నారు. ఈ పథకం ద్వారా మహిళలు సుమారు 290 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసి, దాదాపు రూ. 10,000 కోట్ల ప్రయాణ ఖర్చును ఆదా చేసుకున్నారని వెల్లడించారు. బాన్సువాడ డిపో పరిధిలోనే పథకం ప్రారంభం నుండి 2026 మార్చి 30 వరకు సుమారు 2.42 కోట్ల మహిళా ప్రయాణి కులు ఉచితంగా ప్రయాణిం చగా, వారు రూ. 90.32 కోట్లను ఆదా చేసుకున్నట్లు తెలిపారు. ఈ విజయానికి రాష్ట్రంలోని మహిళలకు ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మహిళలను ఘనంగా సన్మా నించారు. కార్యక్రమంలో బాన్సువాడ పట్టణ ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు మరియు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొ న్నారు.

# గోదావరి పుష్కర ఏర్పాట్ల పనులను వేగవంతం చేయాలి.

అధికారులకు కలెక్టర్ ఇలా త్రిపాఠి దిశానిర్దేశం.: కందకుర్తి పుష్కరఘాట్ సందర్శన.





నిజామాబాద్, మార్చి 31 (ప్రజా గళం ప్రతినిధి) వచ్చే ఏడాది జూలైలో అట్టహాసంగా జరుగనున్న గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని ఏర్పాట్లను వేగవంతం చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. రెంజల్ మండలంలోని కందకుర్తి పుష్కర ఘాట్ ను కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం సంబంధిత శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. పక్షం రోజుల క్రితం కూడా ఈ పుష్కర ఘాట్ ను సందర్శించిన సమయంలో అధికారులకు పురమాయించిన పనులను వారు ఏమేరకు చేపట్టారని క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. పుష్కర ఘాట్ కు వచ్చే మార్గాలలో రహదారుల మరమ్మతులు, విస్తరణ పనులను, శివాలయం వద్ద కొనసాగుతున్న పనులను కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. భక్తులకు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్దంగా పనులు చేపట్టాలని అన్నారు. పుష్కరాల సమయంలోనే కాకుండా ఈ ప్రదేశానికి సాధారణ సమయాలలోనూ భక్తులు తరలివస్తారని, వారి సౌకర్యార్థం పరిసరాల పరిశుభ్రతతో పాటు భక్తులకు కనీస వసతులు అందుబాటులో ఉండేలా చొరవ చూపాలన్నారు. గోదావరి పుష్కరాలకు త్రివేణి సంగమ ప్రాంతం అయినందున ఈ ఘాట్ వద్ద పుణ్య స్నానాల కోసం ప్రముఖులతో పాటు, లక్షలాదిగా భక్తులు పుణ్య స్నానాలకు తరలివచ్చే అవకాశాలు ఉన్నందున ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. రాకపోకలకు ఆటంకాలు తలెత్తకుండా ఉండేందుకు ఆయా మార్గాలలో అవసరమైన చోట కల్వర్టుల నిర్మాణాలు సైతం చేపట్టాలన్నారు. వి.వి.ఐ.పీల కోసం హెలిప్యాడ్ ను నిర్మించాలని, వాహనాల పార్కింగ్, మరుగుదొడ్లు, తాత్కాలిక గదులు, భక్తులు బస చేసేందుకు వీలుగా తగిన వసతి, షామియానాలు వంటి వాటిని నాణ్యతతో చేపట్టి నిర్ణీత గడువు లోపు పూర్తి చేసేలా చూడాలన్నారు. ఘాట్ వద్ద ప్రమాదాలకు ఆస్కారం లేకుండా అన్ని జాగ్రత్తలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అంతకుముందు కలెక్టర్ కందకుర్తి గ్రామ పంచాయతీ కార్యాలయంలో రెంజల్ మండల అధికారులతో సమావేశం అయ్యారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్, జనాభా గణన ప్రక్రియల నిర్వహణపై కీలక సూచనలు చేశారు. కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, దేవాదాయ శాఖ అధికారులు కమల, విజయరామారావు, తహసిల్దార్ శ్రవణ్, ఇరిగేషన్, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు ఉన్నారు.

# 4 లేబర్ కోడులను వెంటనే వెనక్కితీసుకోవాలి.

### సిపి ఎం.జిల్లా కార్యదర్శి ఏ.రమేష్ బాబు,సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్‌లు డిమాండ్. సిపిఎం. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బోధన్ లో ధర్నా.

బోధన్ ప్రతినిధి,మార్చి 31: (ప్రజా గళం) : నేటి నుంచి దేశవ్యాప్తంగా కార్మిక వర్గం పోరాడి సాధిం చుకున్న కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడులను అమలు జరపటానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణ యించటాన్ని వ్యతిరేకిస్తూ సిపిఎం అలాగే ప్రజా సంఘా ల ఆధ్వర్యంలో మంగళవారం బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్లే కార్డులను ప్రదర్శిస్తూ ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతి రేకంగా కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిర సన వ్యక్తం చేశారు.

అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు,సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ లు మాట్లాడుతూ..అనేక దశాబ్దాలుగా కార్మి క వర్గం పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తూ, పెట్టుబడిదారులకు, కార్పొరేట్ కంపెనీలకు కార్మిక వర్గా న్ని బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడులను తీసుకువచ్చి వాటిని రేపటినుండి అమలు జరపాలని నిర్ణయించారని దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు వారు చెప్పారు. ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకొని కార్మిక చట్టాలను అమలు జరపాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ విధానాన్ని నిరసిస్తూ కేరళ రాష్ట్రంలో ఆ రాష్ట్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడులను తమ రాష్ట్రంలో అమలు జరపమని నిర్ణయించి అసెంబ్లీలో తీర్మానం చేయటం జరిగిందని,అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా అసెంబ్లీలో పేపర్ కోడ్లను వ్యతిరేకిస్తూ తీర్మానం చేయాలని వాటిని అమలు జరపకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ కార్మిక వర్గం పెద్ద ఎత్తున పోరాటంలోకి రావాల్సి వస్తుందని వారు అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులతో పాటు రైతాంగాన్ని,ప్రజలను నష్టపరిచే విద్యుత్తు సవరణ బిల్లును తీసుకురావడం కూడా సరైనది కాదని దాన్ని వెనక్కి తీసుకోవాలని వారన్నారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు శంకర్ గౌడ్,వికలాంగుల సంఘం జిల్లా కార్యదర్శి యేశాల గంగాధర్,రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యద ర్శులు ఎం.గంగాధరప్ప,పి.వెంకటేష్,సిఐటియు జిల్లా కోశాధికారి నన్నే సాబ్,నాయకులు పోశెట్టి,గోపి, కుమారస్వామి తదితరులతో పాటు వివిధ సంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్షోభంలో టైల్స్ వ్యాపారం.

## రేట్లు పెరగడంతో యజమానుల ఉక్కిరి బిక్కిరి.
## గుజరాత్ లో మూతపడ్డ సిరామిక్ ఫ్యాక్టరీలు.
## సప్లై లేకపోవడంతో తదుపరి పరిస్థితి ఏంటి?



నిజామాబాద్ మార్చ్ 31 (ప్రజా గళం ప్రతినిధి) ఇరాన్ తో జరుగుతున్న యుద్ధం మన దేశంలోని పరిశ్రమలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. కమర్షియల్ గ్యాస్ కొరతతో క్రమేనా ఫ్యాక్టరీలు మూతపడుతున్నాయి. ఇప్పటికే ఫ్యాక్టరీలకు ప్రధాన రాష్ట్రమైన గుజరాత్ లో 1 25 మోర్బీ సిరామిక్ ఫ్యాక్టరీలు మూతపడ్డాయి. యుద్ధశీ ఇలాగే కొనసాగితే పెద్ద పెద్ద ఫ్యాక్టరీలతో పాటు చిన్న ఫ్యాక్టరీలు పూర్తిగా మూసుకోవాల్సి వస్తుంది. దీంతో కార్మికులు, ఫ్యాక్టరీల యజమానులు రోడ్డున పడాల్సిన దుర్భర పరిస్థితి ఏర్పడనుంది. యుద్ధం కారణంగా జిల్లాలో టైల్స్ సప్లై లేకపోవడంతో షాపుల యజమానుల పరిస్థితి ఆందోళనకరంగా మారిందని జై గణేష్ టైల్స్ యజమాని మదన్ నాయుడు ఆందోళన వ్యక్తం చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుజరాత్ నుండి సప్లై లేకపోవడంతో ఉన్న స్టాకు అమ్మిన తర్వాత తమ పరిస్థితి ఆగమ్యగోచరంగా మారనుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్న స్టాకు అమ్మేంతవరకే పాత రేట్లు కొనసాగుతాయ ని ,అక్కడ ఉన్న స్టాక్ కూడా అధికంగా రేట్లు పెంచి పంపడంతో కొనుగోలుదారులు ముందుకు రావడంలేదని ఆయన తెలిపారు. సముద్రం గుండా వచ్చే గ్యాస్ కొరత వల్లే ఫ్యాక్టరీలు మూతపడుతున్నాయని, దీనిపట్ల ప్రభుత్వం స్పందించి తగు న్యాయం చేస్తే ఇటు షాప్ యజమానులకు, వినియోగదారులకు న్యాయం చేసినట్లు అవుతుందని మదన్ నాయుడు కోరారు.

# జిల్లా స్థాయి క్రీడా పోటీలు ఘనంగా..

## యువతకు ప్రేరణగా నిలిచిన మేరా యువ భారత్.




బాన్సువాడ, మార్చి 31, ప్రజాగళం. : మేరా యువ భారత్ ఆధ్వ ర్యంలో జిల్లా స్థాయి క్రీడా పోటీలను బాన్సువాడ పట్ట ణంలోని ప్రొఫెసర్ జయశంకర్ మినీ స్టేడియంలో మంగళవా రం ఘనంగా నిర్వహించారు. పోటీల్లో బాన్సువాడ, బిచ్కుం ద, గాంధారి, ఎల్లారెడ్డి, నిజాం సాగర్ బ్లాక్‌లకు చెందిన క్రీడా కారులుఉత్సాహంగాపాల్గొన్నారు. కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా బాన్సువాడ పట్టణ సీఐ శ్రీధర్, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ వెంకట రెడ్డి హాజరై క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని సూచించారు. క్రీడలు ఆడడం వల్ల మానసిక ఉల్లాసం, శారీర క దృఢత్వం పెరిగి ఆరోగ్యంగా ఉ ంటారని పేర్కొన్నారు. ఇలాంటి పోటీల్లో రాణించిన వారు రాష్ట్ర, జాతీయ స్థాయి ల్లోనే కాకుండా అంతర్జాతీయ ఒలింపిక్స్‌లో కూడా సత్తా చాటగలరని తెలిపారు. గెలుపు–ఓటములు సహజ మని, కానీ గెలవాలనే తపన, పట్టుదల ఉంటే విజయం తప్పకుండా సాధ్యమ వుతుం దని విద్యార్థులకు సూచించా రు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మేరా యువ భారత్ జిల్లా అధికారి బెల్లాల్ శైలీ, బాన్సువాడ రూర ల్ సీఐ తిరుపతయ్య హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. వాలీబాల్‌లో నిజాంసాగర్ జట్టు, కబడ్డీలో బాన్సువాడ జట్టు, చెస్‌లో బిచ్కుంద మొదటి బహుమ తులు సాధించాయి. పరుగు పందాల్లో బాన్సువాడకు చెందిన భరత్, మహిళల విభాగంలో తెరిస్సా, చదరం గంలో ఐశ్వర్య విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా జిల్లా యూత్ ఆఫీసర్ బెల్లాల్ శైలీ మాట్లాడుతూ మేరా యువ భారత్ యువతలో సేవాభావాన్ని పెంపొం దించడంలో, నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. నేషనల్ యూత్ ఫెస్టివల్, ఇంటర్ స్టేట్ యూత్ ఎక్స్చేం జ్ ప్రోగ్రాం, యూత్ పార్లమెం ట్, ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ వంటి కార్యక్రమాల ద్వారా యువతకు విస్తృత అవ కాశాలుకల్పిస్తున్నట్లుచెప్పారు కార్యక్రమంలో జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మాని టరింగ్ కమిటీ సభ్యుడు సునీల్ రాథోడ్, పీఈటీలు తారాచంద్, సురేందర్, ప్రేమ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిరోధానికి సమిష్టి కృషి
### జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో కలెక్టర్, సీపీ వెల్లడి

నిజామాబాద్: మార్చ్ 31ప్రజాగళం. : మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల రవాణా, విక్రయం, వినియోగంపై గట్టి నిఘా కొనసాగించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి, పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం కలెక్టర్ అధ్యక్షతన మత్తు పదార్థాల నిరోధక కమిటీ జిల్లా స్థాయి సమావేశం జరిగింది.పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. మత్తు పదార్థాల నియంత్రణకు చేపట్టిన చర్యలపై చర్చించి, వాటి నిరోధానికి అవలంబించాల్సిన చర్యలపై అధికారులకు కలెక్టర్, సీపీ దిశానిర్దేశం చేశారు. గడిచిన రెండు మాసాలలో జిల్లాలో ఎక్సైజ్,పోలీస్ శాఖల అధ్వర్యంలో నిర్వహించిన దాడులు, పట్టుబడిన గంజాయి,అల్ప్రాజోలం ఇతర మత్తు పదార్థాలు, నమోదైన కేసులగురించి అధికారులు వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,యువతను, విద్యార్థులను మత్తుకు బానిసలుగా మారుస్తున్న మాదకద్రవ్యాల రవాణా, విక్రయాలపై ఉక్కుపాదం మోపాలని సూచించారు. పోలీస్, ఎక్సైజ్, రవాణా శాఖల సంయుక్త ఆధ్వర్యంలో కమిటీగా ఏర్పడి పక్కాగా కృషి చేయాలన్నారు. డ్రగ్స్ వాడకం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి ప్రజలను చైతన్యపరచేందుకు విస్తృత స్థాయిలో అవ గాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.అన్ని పాఠ శాలలు,కళాశాలల్లో ప్రహరీ క్లబ్స్, యాంటీ డ్రగ్ కమిటీలు క్రియా శీలక పాత్ర పోషించేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.ఈ కమిటీలను బలోపేతం చేస్తూ పూర్తి స్థాయిలో అవి పని చేసేలా చూడాలన్నారు. కొంతమంది గర్భిణీ మహిళలు సైతం క్లోరోఫాం, డైజోఫాం,అల్ప్రాజోలం వంటి హానికారకమైన పదార్థాలను వినియోగిస్తూ తయారు చేసిన కల్తీ కల్లు సేవిస్తున్నట్లు సమాచారం ఉందని,ఇది వారిఆరోగ్యాన్ని దెబ్బ తీయడంతో పాటు పుట్టబోయే బిడ్డ ఆరోగ్యం పై కూడా తీవ్ర దుష్ప్రభావంచూపుతుందని అన్నారు.దీనిని దృష్టిలో పెట్టుకొని గర్భిణీ స్త్రీలు కల్తీ కల్లుబారిన పడకుండా గ్రామగ్రామాన అంగన్వాడి కార్యకర్తలద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజా పాలన –ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలలో సైతంమత్తు పదార్థాలగురించి ప్రజల్లో చైతన్యం పెంపొంది ంచాలని సూచించారు. ప్రధాన రహదారుల పక్కన దాభాలలో విస్తృత తనిఖీలు నిర్వహించాలని ఫుడ్ సేఫ్టీ అధికారులను ఆదేశించారు.

# మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిరోధానికి సమిష్టి కృషి.

## – జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో కలెక్టర్, సీపీ వెల్లడి.







నిజామాబాద్, మార్చి 31 (ప్రజా గళంప్రతినిధి) మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల రవాణా, విక్రయం, వినియోగంపై గట్టి నిఘా కొనసాగించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి, పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం కలెక్టర్ అధ్యక్షతన మత్తు పదార్థాల నిరోధక కమిటీ జిల్లా స్థాయి సమావేశం జరిగింది. పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. మత్తు పదార్థాల నియంత్రణకు చేపట్టిన చర్యలపై చర్చించి, వాటి నిరోధానికి అవలంభించాల్సిన చర్యలపై అధికారులకు కలెక్టర్, సీపీ దిశానిర్దేశం చేశారు. గడిచిన రెండు మాసాలలో జిల్లాలో ఎక్సైజ్, పోలీస్ శాఖల అధ్వర్యంలో నిర్వహించిన దాడులు, పట్టుబడిన గంజాయి, అల్ప్రాజోలం ఇతర మత్తు పదార్థాలు, నమోదైన కేసుల గురించి అధికారులు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, యువతను, విద్యార్థులను మత్తుకు బానిసలుగా మారుస్తున్న మాదకద్రవ్యాల రవాణా, విక్రయాలపై ఉ క్కుపాదం మోపాలని సూచించారు. పోలీస్, ఎక్సైజ్, రవాణా శాఖల సంయుక్త ఆధ్వర్యంలో కమిటీగా ఏర్పడి పక్కాగా కృషి చేయాలన్నారు. డ్రగ్స్ వాడకం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి ప్రజలను చైతన్యపరచేందుకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. అన్ని పాఠశాలలు, కళాశాలల్లో ప్రహరీ క్లబ్స్, యాంటీ డ్రగ్ కమిటీలు క్రియాశీలక పాత్ర పోషించేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఈ కమిటీలను బలోపేతం చేస్తూ పూర్తి స్థాయిలో అవి పని చేసేలా చూడాలన్నారు. కొంతమంది గర్భిణీ మహిళలు సైతం క్లోరోఫాం, డైజోఫాం, అల్ప్రాజోలం వంటి హానికారకమైన పదార్థాలను వినియోగిస్తూ తయారు చేసిన కల్తీ కల్లు సేవిస్తున్నట్లు సమాచారం ఉందని, ఇది వారి ఆరోగ్యాన్ని దెబ్బ తీయడంతో పాటు పుట్టబోయే బిడ్డ ఆరోగ్యం పై కూడా తీవ్ర దుష్ప్రభావం చూపుతుందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని గర్భిణీ స్త్రీలు కల్తీ కల్లు బారిన పడకుండా గ్రామగ్రామాన అంగన్వాడి కార్యకర్తల ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజా పాలన –ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలలో సైతం మత్తు పదార్థాల గురించి ప్రజల్లో చైతన్యం పెంపొందించాలని సూచించారు. ప్రధాన రహదారుల పక్కన దాభాలలో విస్తృత తనిఖీలు నిర్వహించాలని ఫుడ్ సేఫ్టీ అధికారులను ఆదేశించారు. తద్వారా ఓపీఎం (నల్లమందు) వంటి వాటి వినియోగాన్ని గుర్తించి నియంత్రించవచ్చని సూచించారు. రెసిడెన్షియల్ స్కూళ్లు, కళాశాలల్లో విద్యార్థులకు రిసోర్స్ పర్సన్ల ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, విద్యార్థులచే వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించేలా చూడాలన్నారు. మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలను రవాణా చేసే వారిని, వాటిని విక్రయిస్తున్న వారిని, వాటిని వినియోగిస్తున్న వారిని పక్కాగా గుర్తిస్తూ గట్టి నిఘా కొనసాగిస్తున్నామని పోలీస్ కమిషనర్ పి.సాయిచైతన్య తెలిపారు. ఇప్పటికే పలువురిని అరెస్టు చేశామని, ఇకపై మరింత కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా గంజాయి, క్లోరల్ హైడ్రేట్, డైజోఫామ్, అల్ప్రాజోలం వంటి మత్తు పదార్థాల రవాణా, విక్రయాలు జరుగుతున్నట్లు గమనిస్తే పోలీసులకు సమాచారం అందించాలని, టోల్ ఫ్రీ నెంబర్ 1908 కు కూడా ఫోన్ చేసి తెలియజేయవచ్చని సీ.పీ సూచించారు. మత్తును కలుగజేసే ఔషధాలు పక్కదారి పట్టకుండా, వాటి వినియోగం పై కూడా పర్యవేక్షణ జరపాలని జిల్లా ఔషధ నియంత్రణ విభాగం అధికారులకు సూచించారు. పాఠశాలలు, కళాశాలలకు 100 మీటర్ల దూరం లోపు సిగరెట్లు, గుట్కాలు వంటి విక్రయాలు జరుగకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ దిలీప్ కుమార్, ఆర్డీఓ రాజేంద్ర కుమార్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి, డీఈఓ అశోక్, డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ దుర్గా ప్రమీల,.డీటీఓ ఉమా మహేశ్వరరావు, జిల్లా ఔషధ నియంత్రణ అధికారిణి శ్రీలత, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, డీడబ్ల్యూఓ పద్మ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు. : కలెక్టర్ ఇలా త్రిపాఠి.

## రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో దిశా నిర్దేశం.






నిజామాబాద్, మార్చి 31( ప్రజా గళం ప్రతినిధి) రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి దిశా నిర్దేశం చేశారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటిస్తే, ప్రమాదాలకు ఆస్కారం ఉండదని అన్నారు. ఈ దిశగా పాఠశాలలు, కళాశాలల విద్యార్థులతో పాటు అన్ని వర్గాల ప్రజలకు అందుబా టులో ఉన్న మార్గాల ద్వారా చైతన్యపర్చేందుకు కృషి చేయాలన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదా యంలోని కాన్ఫరెన్స్ హాల్ లో కలెక్టర్ అధ్యక్షతన మంగళవారం రోడ్డు భద్రతా కమిటీ సమావేశం జరుగగా, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య హాజరయ్యారు. నేషనల్ హైవే అథారిటీ, ఆర్ అండ్ బి, రవాణా శాఖ, ఆర్టీసీ, పంచాయతీ రాజ్, విద్యుత్, వైద్యారోగ్యం, మున్సిపల్ తదితర శాఖల అధికారులతో పాటు రోడ్ సేఫ్టీ కమిటీ సభ్యులు, రెడ్ క్రాస్ ప్రతినిధులు పాల్గొన్నారు. తరుచూ రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్న 55 బ్లాక్ స్పాట్ ప్రాంతాల గురించి, ప్రమాదాలకు గల కారణాలపై సమావేశంలో చర్చించి పలు సూచనలు చేశారు. ప్రమాదాలను నిలువరించేందుకు ఆయా శాఖల వారీగా చేపట్టాల్సిన చర్యల గురించి కలెక్టర్ సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం లైన్ డిపార్ట్ మెంట్స్ కు చెందిన అధికారులు పరస్పర సమన్వయంతో, సమిష్టిగా కృషి చేయాలన్నారు. సాయంత్రం ఐదు గంటల తరువాత ఇసుక లోడ్ తో కూడిన వాహనాలు తిరగకుండా నిఘా ఉంచాలన్నారు. స్కూల్ బస్సుల తనిఖీ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని, ప్రతి వాహనం తగిన ఫిట్ నెస్ కలిగి ఉండాలన్నారు. వరి కోతల సమయంలో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నట్లు గణాంకాల ద్వారా తెలుస్తోందని, దీనిని దృష్టిలో పెట్టుకొని ఓవర్ లోడ్ తో వెళ్ళే వాహనాలను నియంత్రించేలా కార్యాచరణ అమలు చేయాలన్నారు. అతి వేగం, తాగి వాహనాలు నడపడం, సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడపడం వల్ల కలిగే అనర్థాలను తెలియజేస్తూ విద్యార్థులకు, వాహన డ్రైవర్లకు, ప్రజలకు అవగాహన పెంపొందేలా విరివిగా ప్రచారం నిర్వహించాలని అన్నారు. బ్లాక్ స్పాట్లుగా గుర్తించబడిన ప్రదేశాలలో తక్షణ చర్యలు చేపట్టి ప్రమాదాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. ఎక్కడ ప్రమాదం జరిగినా, అందుకు గల కారణాలపై పూర్తిస్థాయిలో పరిశీలన జరపాలని, తద్వారా అలాంటి చోట్ల మరోమారు ప్రమాదాలు జరుగకుండా నియంత్రణ చర్యలు చేపట్టేందుకు అవకాశం ఉంటుందన్నారు. అధికారులు అంకితభావంతో కృషి చేస్తూ నిజామాబాద్ ను ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ దిలీప్ కుమార్, ఆర్డీఓ రాజేంద్ర కుమార్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి, డీఈఓ అశోక్, డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ దుర్గా ప్రమీల, డీటీఓ ఉమా మహేశ్వరరావు, డీఈఓ అశోక్, జిల్లా వ్యవసాయ అధికారి వీరస్వామి, హర్ష తదితరులు పాల్గొన్నారు.

## రికవరీ చేసిన సెల్ ఫోన్లను బాధితులకు అప్పగించిన :ఆర్మూర్ సీఐ సత్యనారాయణ గౌడ్

ఆర్మూరు మార్చ్ 31ప్రజాగళం. ఆర్మూర్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో పోయినటువంటి మొబైల్ ఫోన్లను CEIR పోర్టల్ ద్వారా సేకరించి బాధితులకు (03) మొబైల్ ఫోన్ లను సీఐ సత్యనారాయణ గౌడ్ అప్పగించడం జరిగింది. అనంతరం సిఐ మాట్లాడుతూ ఇందులో గత రెండు సంవత్సరాలక్రితం పోయినటువంటి మొబైల్ ఫోన్ లను వెతికి బాధితులకు యన్.సతీష్,నవీన్ ,రాజు కు అప్పగించడం జరిగింది.ఈ సందర్భంగా బాధితులు పోలీసు బృందానికి కృతజ్ఞతలు తెలియజేసారు.